# ఎలగందల్ టైమ్స్

సంపుటి: 02
సంచిక: 300

ప్రతి అక్షరం ప్రజల కోసం..

తెలుగు దినపత్రిక | కరీంనగర్ | శనివారం 03, మే 2025




## గవర్నర్‌ను కలిసిన కాంగ్రెస్ నేతలు

తెలంగాణ ప్రభుత్వం బీసీలకు రాజకీయ, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ఉభయ సభల్లో చేసిన బిల్లుకు ఏప్రిల్ 8న గవర్నర్ ఆమోదం తెలిపారు. రాష్ట్రపతికి పంపడంతో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర హౌజ్ ఫెడ్ మాజీ చైర్మన్, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, తెలంగాణ కాంగ్రెస్ బీసీ నేతలు తదితరులు ధన్యవాదాలు తెలిపారు.





### త్రిశంకు స్వర్గంలో పురుమల్ల భవిష్యత్

### రెండుగా చీలిన కరీంనగర్ కాంగ్రెస్

# డైలామాలో పీసీసీ చీఫ్

- వేటుకు పొన్నం వర్గం తీవ్ర ఒత్తిడి
- అనుకూలంగా డీసీసీ,సిటీ కాంగ్రెస్ నివేదికలు

పార్టీ బలహీనంగా ఉన్నా రాజకీయాలు నెరపడంలో కరీంనగర్ కాంగ్రెస్ నేతల తీరే సెపరేటు. జరిగిన వివాదాన్ని ఏ మాత్రం సద్దుమణగకుండా గల్లీ నుంచి ఢిల్లీ వరకు చర్చోపచర్చలు జరిగేలా ఒత్తిడి తీసుకువస్తూ ముఖ్య నేతల ను సైతం అయోమయానికి గురి చేస్తుండటం గమనార్హం. డీసీసీ సమావేశంలో జరిగిన రగడకు కారకునిగా అభియోగిస్తూ అసెంబ్లీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని కొందరు నేతలు.. ఏకంగా బహిష్కరించాలంటూ మరికొందరు నేతలు రెండు రోజులుగా గాంధీభవన్ బాట పట్టారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పురుమల్లపై వేటు వేయాల్సిందేనంటూ ఒత్తిడి పెంచారు. వ్యవహారం పురుమల్లకు వ్యతిరేకంగా సాగుతున్నదని ప్రచారం జరుగుతున్న తరుణంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. సమావేశంలో పురుమల్ల శ్రీనివాస్ తన ప్రసంగంలో ఎక్కడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావన గాని.. అగౌరవపరిచేలా వ్యాఖ్యలు చేయలేదంటూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం నివేదిక సమర్పించడం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ను డైలామాలో పడవేసింది. ఈ పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం ఏం చేయబోతున్న దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.

- కరీంనగర్, ఎలగందల్ టైమ్స్

## 2 ఎవరి దారి వారిదే..

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి పురుమల్ల శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత నెల 28న జరిగిన డీసీసీ సమావేశంలో పురుమల్ల శ్రీనివాస్ తన ప్రసంగంలో పరోక్షంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేయడం గొడవకు దారి తీసిన విషయం తెలిసిందే. దీనిపై మరుసటి రోజే పురుమల్ల శ్రీనివాస్ తనపై దాడి జరిగిందంటూ పీసీసీ, ఏఐసీసీ నేతలందరికీ ఫ్యాక్సు ద్వారా నోట్ పంపించా రు. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు మాత్రం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించారు. పురుమల్ల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాల్సిందేనంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల వద్ద ఒత్తిడి పెంచారు. నాలుగు రోజుల వ్యవధిలోనే కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది. త్వరలో స్థానిక సంస్థల, మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికలు జరగనున్న తరుణంలో పార్టీ వ్యవహారం రచ్చకెక్కిన వైనంపై కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియకుండా పోయిందని వాపోతున్నారు.

# డైలామాలో పీసీసీ చీఫ్

- త్రిశంకుస్వర్గంలో పురుమల్ల భవిష్యత్
- వేటుకు పొన్నం వర్గం తీవ్ర ఒత్తిడి
- అనుకూలంగా డీసీసీ,సిటీ కాంగ్రెస్ నివేదికలు
- రెండుగా చీలిన కరీంనగర్ కాంగ్రెస్

(కరీంనగర్, ఎలగందల్ టైమ్స్)

పార్టీ బలహీనంగా ఉన్నా రాజకీయాలు నెరపడంలో కరీంనగర్ కాంగ్రెస్ నేతల తీరే సెపరేటు. జరిగిన వివాదాన్ని ఏ మాత్రం సద్దుమణగకుండా గల్లీ నుంచి ఢిల్లీ వరకు చర్చోపచర్చలు జరిగేలా ఒత్తిడి తీసుకు వస్తూ ముఖ్య నేతలను సైతం అయోమయానికి గురి చేస్తుండటం గమనార్హం. డీసీసీ సమావేశంలో జరిగిన రగడకు కారకునిగా అభియోగిస్తూ అసెంబ్లీ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేయాల ని కొందరు నేతలు.. ఏకంగా బహిష్కరించాలంటూ మరికొందరు నేతలు రెండు రోజులుగా గాంధీభవన్ బాట పట్టారు. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి పురుమల్లపై వేటు వేయాల్సిందేనంటూ ఒత్తిడి పెంచారు. వ్యవహారం పురుమల్లకు వ్యతిరేకంగా సాగుతున్నదని ప్రచారం జరుగుతున్న తరుణంలో అనూహ్య పరిణామం చోటు చేసుకున్నది. సమావేశంలో పురుమల్ల శ్రీనివాస్ తన ప్రసంగంలో ఎక్కడా మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రస్తావన గాని.. అగౌరవపరిచేలా వ్యాఖ్యలు చేయలేదంటూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్, సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుక్రవారం నివేదిక సమర్పించడం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ ను డైలామాలో పడవేసింది. ఈ పరిస్థితుల్లో పార్టీ నాయకత్వం ఏం చేయబోతున్న దానిపై పార్టీ వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొన్నది.

## ఎవరి దారి వారిదే..

కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పురుమల్ల శ్రీనివాస్ రాజకీయ భవిష్యత్ ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. గత నెల 28న జరిగిన డీసీసీ సమావేశంలో పురుమల్ల శ్రీనివాస్ తన ప్రసంగంలో పరోక్షంగా మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేయడం గొడవకు దారి తీసిన విషయం తెలిసిందే. దీనిపై మరుసటి రోజే పురుమల్ల శ్రీనివాస్ తనపై దాడి జరిగిందంటూ పీసీసీ, ఏఐసీసీ నేతలందరికీ ఫ్యాక్సు ద్వారా నోట్ పంపించారు. అయితే మంత్రి పొన్నం ప్రభాకర్ అనుచరులు మాత్రం ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణించారు. పురుమల్ల శ్రీనివాస్ పై చర్యలు తీసుకోవాల్సిందేనంటూ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల వద్ద ఒత్తిడి పెంచారు. నాలుగు రోజుల వ్యవధిలోనే కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది. త్వరలో స్థానిక సంస్థల, మున్సిపల్, పంచాయతీరాజ్ ఎన్నికలు జరగనున్న తరుణంలో పార్టీ వ్యవహారం రచ్చకెక్కిన వైనంపై కార్యకర్తలు ఆవేదన చెందుతున్నారు. తమ గోడు ఎవరికి చెప్పుకోవాలో తెలియకుండా పోయిందని వాపోతున్నారు.

## రాహుల్ గాంధీకీ ఫిర్యాదు..

పురుమల్ల శ్రీనివాస్‌ను సమావేశంలోనే తీవ్రంగా ప్రతిఘటించిన ఆర్టీఏ మెంబర్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల రాహుల్ జరిగిన తీరు గురించి.. పురుమల్ల శ్రీనివాస్ వ్యవహరించిన వైనంపై కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, రాష్ట్ర పార్టీ ఇన్ చార్జి మీనాక్షి నటరాజన్, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ కు ఫ్యాక్సు ద్వారా ఫిర్యాదు చేశారు. సీనియర్ కాంగ్రెస్ నేత, మంత్రి పొన్నం ప్రభాకర్ ను కొంతకాలంగా ఉద్దేశ్యపూర్వంకగానే పురుమల్ల శ్రీనివాస్ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని.. ఇప్పటికే రెండుసార్లు షోకాజ్ నోటీసులు జారీ చేసినా కూడా పద్ధతి మార్చుకొని పురుమల్లపై చర్యలు తీసుకోవాలని పడాల రాహుల్ అగ్రనేతలకు విజప్తి చేశారు.













## ఏకతాటిపైన కవ్వంపల్లి, కోమటిరెడ్డి..

డీసీసీ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి నుంచి సమావేశంలో వివాదంపై వెంటనే వివరణ ఇవ్వాలని పీసీసీ నుంచి శుక్రవారం ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో ఈ ఇద్దరు నేతలు కూడా ఏకాభిప్రాయంతో నివేదిక సమర్పించారని సమాచారం. డీసీసీ సమావేశంలో పురుమల్ల శ్రీనివాస్ తన ప్రసంగంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పట్ల అమర్యాదగా మాట్లాడలేదని.. అటువంటి ప్రస్తావన కూడా తీసుకురాలేదని.. ఉద్దేశ్యపూర్వకంగానే కొందరు సమావేశంలో గొడవను సృష్టించారంటూ ఆ నివేదికలో పేర్కొన్నారని తెలుస్తోంది. జిల్లాకు సంబంధించిన ఇద్దరు కీలక నేతలు ఘటనకు సంబంధించి పురుమల్ల శ్రీనివాస్ కు అనుకూలంగా నివేదిక ఇవ్వడం విశేషం.

## అర్బన్ బ్యాంకు నేతల ఫిర్యాదు..

కరీంనగర్ అర్బన్ బ్యాంకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి ఆధ్వర్యంలో బ్యాంకు డైరెక్టర్లు రాజధానికి చేరుకొని పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్‌ను కలుసుకున్నారు. ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ పై ఫిర్యాదులు చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను ఉద్దేశించి ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్ సమక్షంలోనే దుర్మార్గుడు అని ఆరోపణలు చేశారని తెలిపారు. పార్టీ నాయకులు, మీడియా సమక్షంలోనే పురుమల్ల మంత్రి పొన్నం ప్రతిష్టను దెబ్బతీసేందుకు ప్రయత్నించారని వారు తెలిపారు. గతంలో షోకాజ్ నోటీసు ఇచ్చినా చర్యలు లేకపోవడం వల్లే ఆయన శృతి మించిపోతున్నారని.. వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ముక్క భాస్కర్, మడుపు మోహన్, మార్క రాజు, నాగుల సతీష్, బొమ్మరాతి సాయికృష్ణ, ముద్దసాని క్రాంతి తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ..

తాజా పరిణామాలతో కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై పీసీసీ ఏం నిర్ణయం తీసుకోనున్న దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. జరిగిన గొడవలో మంత్రిని దూషించారని కొందరు.. అసలు మంత్రి ప్రస్తావన లేదంటూ మరి కొందరు భిన్నంగా స్పందించడంతో కరీంనగర్ లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలింది. ఇరువర్గాలకు చెందిన నేతల ఆరోపణలు, ప్రత్యారోపణలతో పార్టీ రాజకీయం మరింత వేడెక్కింది. ఈ క్రమంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై చర్చ జరుగుతోంది. పార్టీ నాయకత్వం సీరియ స్‌గా తీసుకున్న పక్షంలో వ్యవహారాన్ని క్రమశిక్షణ సంఘానికి సిఫార్సు చేయడం జరుగుతుందని.. తద్వారా కమిటీ విచారణ అనంతరమే చర్యలు ఉంటాయే తప్ప అప్పటి వరకు వేచి చూడక తప్పదని చెబుతున్నారు. మరోవైపు వ్యవహారం వ్యక్తిగతమని పీసీసీ చీఫ్ భావించిన పక్షంలో మొత్తం వివాదమే టీ కప్పులో తుపానులా ముగిసిపోవడం ఖాయమనే అభిప్రాయం బలంగా వ్యక్తమవుతోంది.

## పీసీసీతో వెలిచాల వర్గం భేటీ..

కరీంనగర్ పార్లమెంట్ ఇన్‌చార్జి వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో పలువురు మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నేతలు శుక్రవారం గాంధీ భవన్ లో పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తో భేటీ అయ్యారు. అ సెంబ్లీ నియోజకవర్గ ఇన్ చార్జి పదవి నుంచి తప్పిం చాలని..పురుమల్లను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పలువురు నేతలు మహేష్ గౌడ్ ను కోరారు. పురుమ ల్ల శ్రీనివాస్ వల్లే గొడవ జరిగిందని.. కార్యకర్తలపై దాడి జరిగిందంటూ ఫిర్యాదు చేశారు. దీనిపై మహేష్ కుమార్ గౌడ్ స్పందిస్తూ సీనియర్, జూనియర్ తేడా లేకుండా అందరూ సమన్వయంతో పార్టీ కలిసి పని చేయాలని .. సమావేశంలో జరిగిన వివాదంపై పూర్తి సమాచారం తెప్పించుకుంటున్నామని.. ఎవరూ ఆందో ళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు. డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్ రెడ్డి, రహమత్ హుస్సేన్, పులి ఆంజనేయులు, మడు పు మోహన్, మల్లిఖార్జున రాజేందర్, ఆకుల నర్సయ్య, పురం రాజేశం, తాళ్ళపల్లి శ్రీనివాస్, భూమాగౌడ్, పడిశెట్టి భూమయ్య, బొమ్మ ఈశ్వర్, సుదగోని లక్ష్మినా రాయ ణ, ఉమాపతి, పత్తెం మోహన్ తదితరులు ఉన్నారు.

# సమస్యల సత్వర పరిష్కారమే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ లక్ష్యం

- మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**ఇల్లంతకుంట, ఎలగందల్ టైమ్స్:** ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా వారి సమస్యలను సత్వరం పరిష్కరించాలన్నదే ఎమ్మెల్యే ఆన్ వీల్స్ ముఖ్యోద్దేశమని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పునరుద్ఘాటించారు. మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో శుక్రవారం ఆయన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమం నిర్వహించగా, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ దూర ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసలకు ఓర్చి సమస్యలు నివేదించడం కోసం క్యాంపు కార్యాలయానికి వస్తున్నారని, అలా కాకుండా యాప్ ద్వారా సమస్యలు నివేదిస్తే వాటిని స్వీకరించి పరిష్కరిస్తామన్నారు. అధికారుల బృందంతో కలిసి ఆ గ్రామానికి వెళ్లి ఆ సమస్యలు పరిష్కరిస్తామని ఆయన వివరించారు. శ్రమ లేకుండా సమస్య పరిష్కారం అవుతున్నప్పుడు శ్రమ తీసుకోవద్దన్నారు. 'ఎమ్మెల్యే ఆన్ వీల్స్' కార్యక్రమాలతో ప్రజలకు వారానికి మూడు రోజులు అందుబాటులో ఉంటూ వారికి మరింత చేరువగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గ్రామస్తుల కోరిక మేరకు అసంపూర్తిగా ఉన్న బ్రిడ్జిని పూర్తి చేసేందుకు 40లక్షలు, అనంతరంలో సీసీ రోడ్ల నిర్మాణానికి 25 లక్షలు మంజూరు చేస్తున్నట్టు కలెక్టర్ ప్రకటించారు. ఈ సందర్భంగా గ్రామంలో నెలకొన్న క్షేత్ర స్థాయి సమస్యలను ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి గ్రామస్తులు తీసుకురాగా,వాటిని తక్షణమే శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కార్యనిర్వాక ఇంజనీర్ సుదర్శన్ రెడ్డి, తహశీల్దార్ ఫారుక్, ఎంపీడీఓ శశికళ, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, ఎంపీఓ శ్రీనివాస్, మండల వ్యవసాయ అధికారి, మిషన్ భగీరథ రాంరెడ్డి మిషన్ భగీరథ గ్రిడ్ చందు, ఏ ఈ ఓ జ్యోతి ఏపీఎం చంద్రయ్య, ఏ డి ఎం వాణి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు చంద్రకళ, సూర్యకళ, ఆరోగ్య విస్తరణ అధికారి బి.వి.ఆర్ ప్రసాద్ సిబ్బంది తారాభాయ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, కేశవరెడ్డి, రజనీకాంత్, సురేందర్ రెడ్డి, రాజేశం, సత్యారెడ్డి, బి లింగం, శ్రీనివాస్, పి వెంకటయ్య, శ్రీనివాస్ పుష్పలత నాగయ్య, చల్ల నారాయణ, ఆకుల సత్యం, ఆనంద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పదిలో మెరిసిన విలాసాగర్ విద్యార్థులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** కలలు సాకారం చేసుకోవాలనే పట్టుదలతో చదివి పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన బోయిన్‌పల్లి మండలం విలాసాగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయిలోనే ఆదర్శంగా నిలువడంతో గ్రామస్తులు, ఉపాధ్యాయులు, గ్రామ యువకులు శుక్రవారం ఈ మేరకు 500లకు పైగా మార్కులు సాధించిన విద్యార్థులను పుష్ప గుచ్చాలు ఇచ్చి అభినందనలతో ముంచెత్తారు. ఈ సందర్భంగా హెచ్ఎం బొలగం శ్రీనివాస్ మాట్లాడుతూ మా పాఠశాల నుండి మొత్తం 22 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 500లకు పైగా మార్కులు 8 మందికి వచ్చాయని, 450 నుండి 500లోపు ఏడుగురికి, 400 నుండి 450లోపు ఆరుగురికి 399 ఒకరికి మార్కులు వచ్చినట్లు ఆయన చెప్పారు. గంగాధర శివాని 559, గంగాధర కావ్య 543, పొన్నం కీర్తన 536 గొట్ల శివాని 534 ముదిగంటి అక్షిత 526 అమ్మిగల్ల రచన 521 ,చిలువేరు వైష్ణవి 519, ధూమాల మయూరి 518 మార్కులు సాధించడంతో వారిని పూలమాలలతో సన్మానించి జ్ఞాపకాలు అంద జేసి ఉపాధ్యాయులను సైతం సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి మిడిదొడ్డి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఏనుగుల కనకయ్య, సుంకపాక చక్రవర్తి, వెంకట్ తోపాటు ఉపాధ్యాయులు రాజిరెడ్డి, వెంకట హనుమాన్, మధుసూదన్ , మోహన కృష్ణ, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపిక

**హుజురాబాద్, ఎలగందల్ టైమ్స్:** హుజురాబాద్ మండలం తుమ్మనపల్లి గ్రామానికి చెందిన యువతి బత్తుల మానస జూనియర్ సివిల్ జడ్జిగా ఎంపికయ్యారు. ఈ సందర్భంగా తుమ్మనపల్లి మాజీ ఎంపీటీసీ బొక్కల రాంరెడ్డి వణ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు. వారు మాట్లాడుతూ.. బత్తుల నర్సద, మల్లేశంల కుమార్తె మానస ఎలుకతుర్తిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు, ఇంటర్మీడియట్ హుజురాబాద్ లోని మాతృశ్రీ జూనియర్ కళాశాలలో, డిగ్రీ హుజురాబాద్ జాగృతి డిగ్రీ కళాశాలలో, పీజీ సోషియాలజీ హనుమకొండ కాకతీయ యూనివర్సిటీలో, అలాగే ఎల్.ఎల్.బిని కాకతీయ యూనివర్సిటీ లా కళాశాలలో పూర్తిచేసిందనీ నిరుపేద కుటుంబానికి చెందిన మానస ఇటీవలే రాత పరీక్షను రాసి జూనియర్ సివిల్ జడ్జి పోస్టుకు ఎంపికయ్యారని తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్‌తో భరోసా

**గంగాధర, ఎలగందల్ టైమ్స్:** అనారోగ్యంతో, ప్రమాదాలతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునే పేద, మధ్యతరగతి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తోందని గంగాధర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.21 లక్షల 16 వేల 500 ఆర్థిక సహాయం మంజూరు అయింది. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శుక్రవారం గంగాధర మండలం మధురానగర్‌లోని ప్రజా కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గంగాధర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, రామిడి రాజిరెడ్డి, గరికంటి కరుణాకర్ ,సత్తు కనుకయ్య, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, కోల ప్రభాకర్, దోమకొండ మహేష్, ముద్దం నగేష్, కర్ర బాపురెడ్డి, మంత్రి మహేందర్, వేముల అంజి తదితరులు పాల్గొన్నారు.



## విశ్వంలోనే మొట్టమొదటి పాత్రికేయుడు మహర్షి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ముల్లోకాలు సంచరించి లోకకళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేసిన మొట్టమొదటి పాత్రికేయుడు, ఖగోళ జర్నలిస్ట్ నారద మహర్షి అని తెలంగాణ ప్రాంత గ్రామ వికాస ప్రముఖ్ జిన్నా సత్యనారాయణరెడ్డి తెలిపారు. సమాచార భారతి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ, పీజీ కళాశాలలో దేవర్షి నారద జయంతి (జర్నలిస్ట్ దినోత్సవం) వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా, వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ నారద మహర్షి విశ్వంలోని అన్ని లోకాలు సంచరించి అక్కడి మాటలు ఇక్కడా, ఇక్కడి మాటలు అక్కడ చేరవేయడమే ప్రవృత్తిగా ధర్మరక్షణ, సమాజ సంక్షేమం, లోక కళ్యాణం కోసం సమాచార రంగాన్ని వికసింపజేశారని పేర్కొన్నారు. సమావేశంలో ఆర్ఎస్ఎస్ బాధ్యులు పాక సత్యనారాయణ, తడగొప్పుల శంకరయ్య, గీకూరి శ్రీనివాస్, సమాచార భారతి బాధ్యులు వేణుగోపాల్, విమల్, పైడిపల్లి శ్రీనివాస్, ఓదెల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జాతీయ మహాసభలను జయప్రదం చేయండి

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ఈ నెల 15-18 వరకు తిరుపతిలో జరగనున్న ఏఐవైఎఫ్ 17వ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బావండ్ల పెల్లి యుగంధర్, రాష్ట్ర సమితి సభ్యులు బోనగిరి మహేందర్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐవైఎఫ్ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్ లో పోస్టర్ విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి భామండ్ల పెల్లి యుగంధర్ రాష్ట్ర సమితి సభ్యులు బోనగిరి మహేందర్ లు సంయుక్తంగా మాట్లాడుతూ భారతదేశంలో యువజన సామర్థ్యాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ప్రధానంగా దేశంలో నిరుద్యోగ సమస్య అధికమయిందని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కాలయాపన చేయడం మూలంగానే దేశ ఆర్థిక వ్యవస్థ ముందుకు పోవడం లేదని వారు విమర్శించారు. పోస్టర్ ఆవిష్కరణలో ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు వెంకటేష్, చిన్న సదాశివ్, అవినాష్, రమేష్, దామోదర్, అఖిల్, మురళి,భాస్కర్, రవి, రమేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.





## సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ

**ఇల్లంతకుంట, ఎలగందల్ టైమ్స్:** ఇల్లంతకుంట మండలానికి చెందిన 67 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన లక్షల రూపాయల విలువగల చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే సత్యనారాయణ పంపిణీ చేశారు. శుక్రవారం ఇల్లంతకుంట మండలం అనంతారం గ్రామంలో నిర్వహించిన ఎమ్మెల్యే ఆన్ వీల్స్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఈ చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మండలానికి 13వ విడతలో 23 మందికి ఆరు లక్షల 20వేల రూపాయలు, 14వ విడతలో 44 మందికి 11 లక్షల రూపాయలు వెరసి మొత్తం 17 లక్షల 20 వేల రూపాయలు మంజూరు కాగా వీటిని ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల పరిషత్ అధికారి శశిధర్, తాసిల్దార్ ఎంఏ ఫరూక్, ఎంపీఓ శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, పార్టీ నాయకులు ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి,ఎలగందుల ప్రసాద్, కేశవరెడ్డి, రజనీకాంత్, సురేందర్ రెడ్డి, రాజేశం, సత్యారెడ్డి, బి లింగం, శ్రీనివాస్, పి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## నమ్మకమే భక్తి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** భగవంతుడి పట్ల నిశ్చలమైన నమ్మకమే భక్తి అని శ్రీదుర్గాభవానీ ఆలయ ధర్మాధికారి, వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ అన్నారు. కరీంనగర్ నగునూర్‌లోని శ్రీదుర్గాభవానీ ఆలయంలో జరుగుతున్న ఆలయ అష్టమ వార్షికోత్సవాలలో భాగంగా చివరి రోజైనా శుక్రవారం ఆదిశంకరాచార్యుల జయంతి సందర్భంగా ఆలయ ప్రాంగణంలోని శ్రీ ఆదిశంకరాలయంలో ఆదిశంకరాచార్యులకు ఫలపంచామృతాభిషేకం, విశేష పూజలు నిర్వహించారు. ఆనంతరం అమ్మవారి సన్నిధిలో దుర్గాభవానీ సుందరేశుల కల్యాణాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అధ్యాత్మిక ప్రసంగం చేస్తు విశ్వాన్ని సృష్టించి నడిపే, శాసించే అజ్ఞాత శక్తే దైవం అన్నారు. భగవంతుడే సర్వోన్నతుడన్నారు. ధర్మాన్ని బోధించే సాహిత్యాన్ని పఠించాలన్నారు. మంచి ఆలోచనలు కలిగించే వేదశాస్త్ర పురాణాదులు ధర్మాన్ని భోదిస్తాయన్నారు. ఈ పూజల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మెన్ వంగళ లక్ష్మన్, ప్రధాన కార్యదర్శి వేములవాడ ద్రోణాచారి, ఆలయ నిర్వహణ కమిటి బాధ్యులు రాచమల్ల ప్రసాద్, పల్లేర్ల శ్రీనివాస్, కైలస నవీన్, తొడుపునూరి వేణుగోపాల్, రాచమల్ల శ్రీనివాస్, ప్రసాద్‌తోపాటు భక్తులు పాల్గొన్నారు.

# దోపిడీ రహిత సమాజ నిర్మాణానికి పోరాటం

### సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ



**చిగురుమామిడి, ఎలగందల్ టైమ్స్:** నిరంతరం ప్రజల పక్షాన నిలుస్తూ దోపిడీ రహిత సమాజ నిర్మాణం కోసమే భారత కమ్యూనిస్టు పార్టీ పోరాటాలు నిర్వహిస్తుందని,వందేళ్ల చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ అని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం చిగురుమామిడి మండల కేంద్రంలోని అమరజీవి ముస్కు రాజిరెడ్డి స్మారక భవన్ లో సీపీఐ మండల 19వ మహాసభ అందె చిన్న స్వామి, గోలీ బాపు రెడ్డి, కయ్యం సుజాత అధ్యక్షతన జరిగినది. మహాసభ ప్రారంభ సూచికగా కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన సీపీఐ జెండాను మాజీ మండల కార్యదర్శి, సీనియర్ నాయకులు తేరాల సత్యనారాయణ ఎగురవేశారు. మహాసభలో మూడు సంవత్సరాల కాలంలో పార్టీ నిర్వహించిన కార్యక్రమాల రిపోర్ట్ ను ప్రవేశ పెట్టారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు ఎవడుస్తున్న పేద ప్రజలకు ఒరిగిందేమీ లేదని నరేంద్ర మోడీ పరిపాలనలో కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు మేలు కలిగించే విధానాలకు పాల్పడుతున్నాడని, నిరుద్యోగం పెరిగిపోయిందని, ఏటా కోటి ఉద్యోగాల మాట నీటి మూటలై నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నాడని, నల్ల డబ్బు వెనక్కు తీసుకరాకపోగా బడా పెట్టుబడిదారులకు అనేక రాయితీలు కల్పిస్తూ పేదలకు అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి మాట్లాడుతూ మండలంలో సిపిఐ కి ఎంతో బలముందని,ఎన్నో పోరాటాలు,ఉద్యమాలు నిర్వహించి అనేక త్యాగాలు చేసిన పార్టీగా మంచి గుర్తింపు ఉందని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేయడంతో పాటు సర్పంచులుగా ఎంపీటీసీలుగా మండలంలో గెలిచి ప్రజల కోసం పనిచేయాలని వెంకటస్వామి పిలుపునిచ్చారు. ఈ మహాసభలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జిల్లా కార్యవర్గ సభ్యులు మాజీ జెడ్పిటిసి అంది స్వామి, బోయిని అశోక్,గూడెం లక్ష్మి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందే చిన్నస్వామి,చాడ శ్రీధర్ రెడ్డి,బోయిని సర్దార్ వల్లభాయ్ పటేల్,కాంతాల శ్రీనివాస్ రెడ్డి,బూడిద సదాశివ,ముద్ర కోల రాజయ్య లతో పాటు కార్యదర్శిలు ప్రతినిధులు హాజరయ్యారు



## సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. సీతారాంపూర్‌లోని ఐ.వి.వై పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సమ్మర్ కోచింగ్ క్యాంపును శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు వివిధ రంగాల్లో రాణించాలన్న ఉద్దేశంతో జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సమ్మర్ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా ఐ. వి. వై పాఠశాల సహకారంతో 40 మంది ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు 30 రోజుల పాటు కంప్యూటర్ అప్లికేషన్స్ లో ఉచిత శిక్షణ ఇస్తున్నామని చెప్పారు. ఇంకా ఎక్కువ మంది విద్యార్థులు వస్తే మరో బ్యాచిలో శిక్షణ ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నామని అన్నారు. ప్రతి విద్యార్థి పట్టుదలతో థియరీ, ప్రాక్టికల్స్ పై దృష్టిపెట్టి విజయవంతంగా కోచింగ్ పూర్తి చేయాలనీ సూచించారు. ఇప్పుడు నేర్చుకున్న నైపుణ్యం భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, ఐ.వి.వై స్కూల్ చైర్మన్ పసుల మహేష్, కో చైర్మన్ శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## రాష్ట్ర రహదారులకు జాతీయ హెూదా కల్పించండి

### నితిన్ గట్కారికి కేంద్ర మంత్రి బండి సంజయ్ లేఖ

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రంలోని ముఖ్యమైన కొన్ని రాష్ట్ర రహదారులను జాతీయ రహదారి హెూదా కలిగిన రహదారులుగా ప్రకటించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం నితిన్ గడ్కరీకి లేఖ రాశారు. కరీంనగర్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో కింది రహదారులను కొత్త జాతీయ రహదారులుగా ప్రకటించాలని కోరారు. కరీంనగర్ ఎన్‌హెచ్-563 సిరిసిల్ల-కామారెడ్డి- ఎల్లారెడ్డి- పిట్లం ఎన్‌హెచ్-161 రహదారి (మొత్తం పొడవు: 165 కిమీ), సిరిసిల్ల ఎన్‌హెచ్ - 365%దీ% వేములవాడ - కోరుట్ల రహదారి (మొత్తం పొడవు: 65 కిమీ), వాటితోపాటు, రాయపూర్ నుండి హైదరాబాద్ వరకు గ్రీన్‌ఫీల్డ్ కారిడార్ పై సమగ్ర ప్రాజెక్టు నివేదికను అత్యుత్తమ ప్రాధాన్యతతో సిద్ధం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. ఇది తెలంగాణ ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల మధ్య అనుసంధానాన్ని గొప్పగా మెరుగుపరుస్తుందన్నారు. ఈ రహదారులు ముఖ్యమైన ఆర్థిక తీర్థ యాత్ర ప్రాంతాలను కవర్ చేస్తాయన్నారు. వీటిని జాతీయ రహదారులుగా అభివృద్ధి చేయడం వలన మెరుగైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల ఆకర్షణ లక్షల మంది పౌరులకు లాభం కలుగుతుందన్నారు.

## ఫీజు బకాయిల విడుదల లేక విద్యార్థుల ఇబ్బందులు

**కరీంనగర్, ఎలగందల్ టైమ్స్:** రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిల విడుదల లేకపోవడం మూలంగా డిగ్రీ కళాశాల యాజమాన్యాలు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించడం లేదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి కసిరెడ్డి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ అన్నారు. రాష్ట్రంలోని కాకతీయ, పాలమూరు, తెలంగాణ, మహాత్మా గాంధీ, శాతవాహన యూనివర్సిటీల పరిధిలోని ఫీజు బకాయిల విడుదల లేక, కళాశాలల నిర్వహణ జరగడంలేదని, అప్పులు తెచ్చి మరి కళాశాలలు నిర్వహిస్తున్నామని ఫీజు బకాయిలు విడుదల చేసే వరకు సెమిస్టర్ పరీక్షలు నిర్వహించమని ప్రకటించాయని, ఇప్పటికే అనేక యూనివర్సిటీలలో పరీక్షలు వాయిదా పడ్డ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సీఎం రేవంత్ రెడ్డి వెంటనే ఫీజు బకాయిలు విడుదల చేసి పరీక్షల నిర్వహణ జరిగేలా చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గట్టు ప్రశాంత్, కిమ్ ఫహద్‌పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా ఆర్.టి.ఎ మెంబర్ పడాల రాహుల్ వసూల్ దందా చేశారని ఫేక్ న్యూస్ పై దిన పత్రికల్లో వచ్చిన కథనాలను సోషల్ మీడియా మాధ్యమాలలో ప్రచారం చేస్తూ వారి గౌరవానికి భంగం కలిగిస్తున్నారని, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పంజాల కృపాసాగర్ ఆధ్వర్యంలో పలువురు యూత్ కాంగ్రెస్ నాయకులు శుక్రవారం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియా మాధ్యమాలలో అసత్య ప్రచారాలు చేస్తున్న యూత్ కాంగ్రెస్ కరీంనగర్ రూరల్ ప్రెసిడెంట్ గట్టు ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫహద్ పై తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు భూక్యా గజన్ నాయక్ , యువజన కాంగ్రెస్ కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్ ముదిరాజ్, యువజన కాంగ్రెస్ కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు కసీఫ్ మీర్జా ,యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ సెక్రటరీ సూఫియాన్, యూత్ కాంగ్రెస్ నాయకులు అర్జున్ గౌతమ్ రెడ్డి, జాప శ్రవణ్ రెడ్డి, మేడి రాజు, జెట్టి విశ్వేశ్వర్, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి అనురాగ్ దాసరపు తదితరులు ఉన్నారు.



# పురమల్లను పార్టీ నుండి బహిష్కరించాలి

**పిసిసికి ఫిర్యాదు చేసిన అర్బన్ బ్యాంక్ సభ్యులు**

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పురమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పార్టీలో ఇద్దరు దొంగలు ఉన్నారని పార్టీ పదవుల పై నేను పంపే నివేదికను అడ్డుకుంటున్నారు ఆ దుర్మార్గుడు అని బహిరంగంగా పార్టీ ఇంచార్జ్ విశ్వనాథ్ జిల్లా నాయకులు కార్యకర్తల ముందు మీడియా ముందు పరుషముగా మాట్లాడి పార్టీ పరువును తీయడానికి ప్రయత్నించాడని పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తున్న పురముల శ్రీనివాస్ ను అసెంబ్లీ ఇంచార్జ్ పదవి నుండి తొలగిస్తూ అలాగే పార్టీ నుండి సస్పెండ్ చేయాలనీ కోరుతూ అర్బన్ బ్యాంక్ సభ్యులు పీసీసీకి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. గతంలో కూడా కరీంనగర్ నియోజకవర్గం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అప్పుడు కూడా పార్టీ పెద్దలను బహిరంగంగా విమర్శించాడు. వినతిపత్రం అందజేసిన వారిలో కరీంనగర్ సహకార కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులు ముక్క భాస్కర్, మడుపు మోహన్, మార్క రాజు, నాగుల సతీష్, బొమ్మ రాతి సాయి కృష్ణ, ముద్దసాని క్రాంతి, ఏ విద్యాసాగర్, బి లక్ష్మణ్ రాజు, షాముద్దీన్ తదితరులు ఉన్నారు.





# ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాలు

- **ఈనెల 7 నుంచి జూన్ 6 వరకు శిక్షణ**
- **13 నుంచి 23 సంవత్సరాల బాలబాలికలు అర్హులు**
- **కరీంనగర్, జగిత్యాల, వేములవాడ, గోదావరిఖనిలలో శిక్షణ శిబిరాలు**

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** హైదరా బాద్ క్రికెట్ అసోసియేషన్ సౌజన్యంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఉచిత క్రికెట్ శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నామని ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు వి.ఆగంరావు అన్నారు. జిల్లా కేంద్రంలోని క్రికెట్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలోని కరీంనగర్‌లో 2 శిబిరాలు, వేములవాడ, జగిత్యాల, గోదావరిఖనిలలో ఒక్కొక్కటి మొత్తం ఐదు క్రికెట్ శిక్షణ శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. ఈనెల 7వ తేదీ నుంచి జూన్ 6వ తేదీ వరకు ఈ ఉచిత శిక్షణ శిబిరాలను నిర్వహించనున్నామని, 13 సంవత్సరాల నుంచి 23 సంవత్సరాల లోపు వయస్సు గల బాల బాలికలు, యువతి యువకులు ఈ శిబిరాలలో పాల్గొనుటకు అర్హులని పేర్కొన్నారు. ఈ పోటీలలో ప్రతిభ చాటే క్రీడాకారులను హెచ్సీఏ క్రీడా పోటీలకు ఎంపిక చేసే అవకాశాలు ఉంటాయని అన్నారు. ఈనెల 6వ తేదీలోగా జిల్లా క్రికెట్ కార్యాలయంలో శిక్షణ శిబిరాలలో పాల్గొనుటకు ఆసక్తి గల క్రీడాకారులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని సూచించారు. కార్యాలయ సిబ్బంది క్రీడాకారుల వివరాలను హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ వెబ్ సైట్లో పొందుపరుస్తారని అన్నారు. వేసవి శిక్షణ శిబిరాలలో ప్రతిభ కనబరిచే క్రీడాకారులతో ఈనెల 12 నుంచి ఉమ్మడి జిల్లా క్రికెట్ పోటీలను నిర్వహించి, అందులో రాణించే క్రీడాకారులను వచ్చే నెలలో హెచ్ సి ఎ లీగ్ లో పాల్గొనే ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా క్రికెటర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఎన్.మురళీధర్ రావు, ఉపాధ్యక్షులు కే.మహేందర్ గౌడ్, వి.మనోహర్రావు, కోశాధికారి బి.శ్రావణ్, సంయుక్త కార్యదర్శి పి.కరుణాకర్ రావు పాల్గొన్నారు.



# నిరుద్యోగుల నోట్లో మట్టి కొట్టిన కాంగ్రెస్

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్**

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు పరమాన్నం పెడతామని, నేడు అందరికీ పంగనామాలు పెడుతుందని, 16 నెలల్లో ఏ ఒక్క హామీని, 6 గ్యారంటీలను సక్రమంగా అమలు చేయకుండా అన్నివర్గాల ప్రజలను నిలువుల మోసం చేసిందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి, బీజేవైఎం కరీంనగర్ జిల్లా ప్రబారి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఫైర్ అయ్యారు. శుక్రవారం కరీంనగర్లోని బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు దుర్శెట్టి సంపత్ ఆధ్వర్యంలో యువ మోర్చా ముఖ్య నేతలతో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఎన్నో కోతలు కోసిన రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ఎగవేతలను మొదలుపెట్టారని విమర్శించారు. కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శులు శశిధర్ రెడ్డి, శ్రీరాముల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు అశోక్, సంపత్, అనిల్, సాయి, అజయ్, జిల్లా కార్యదర్శి మహేష్, జిల్లా అధికార ప్రతినిధులు రమేష్, ప్రసన్న, సాయి కృష్ణరెడ్డి, ప్రశాంత్, పొన్నాల రాం, అరుణ్, ప్రదీప్, శివారెడ్డి, బండి సాగర్, వినయ్, వంశీకృష్ణ, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చర్యలు

**కరీంనగర్ సీపీ గౌస్ ఆలం**



**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కమీషనరేట్ పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ చర్యల దృష్ట్యా నియమ నిబంధనలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. సంబంధిత ఏసీపీ ల నుంచి అనుమతి లేకుండా సభలు, సమావేశాలు, ఊరేగింపులను నిర్వహించకూడదని తెలిపారు. అనుమతులు లేకుండా ఎటువంటి సభలు సమావేశాలు, ర్యాలీలు నిర్వహించకూడదని సంబంధిత అధికారుల నుండి అనుమతులు తప్పనిసరి అని తెలిపారు అనుమతుల కోసం దరఖాస్తు చేయడం ద్వారా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అట్టి కార్యక్రమానికి తగిన విధంగా పోలీసు శాఖ భద్రతాపరమైన చర్యలు చేపడుతుందన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడే వారిపై హైదరాబాద్ నగర పోలీస్ చట్టం, 1348 ఫసలీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని నగర పోలీస్ కమీషనర్ తెలిపారు.

## నీట్ రాసే అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** ఈ నెల 4వ తేదీన(ఆదివారం)నీట్ పరీక్ష జరగనుందని, పరీక్ష కేంద్రంలోనికి అభ్యర్థులను ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు అనుమతిస్తారని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నీట్ పరీక్షకు సంబంధించి పరీక్ష రాసే అభ్యర్థులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. నీట్ పరీక్ష నిర్వహణకు కరీంనగర్ జిల్లా పరిధిలో 7 పరీక్షా కేంద్రాలు కేటాయించినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి అభ్యర్థులు ప్రవేశించేందుకు ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1:30 నిమిషాల వరకు అనుమతిస్తారని పేర్కొన్నారు. నియమిత సమయం దాటిన తర్వాత విద్యార్థులను ఎట్టి పరిస్థితుల్లోనూ పరీక్షా కేంద్రంలోనికి అనుమతి లేనందున అభ్యర్థులు సకాలంలో చేరుకోవాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు పరీక్ష గదికి వెళ్లే ముందు బయోమెట్రిక్ అటెండెన్స్, రిజిస్ట్రేషన్, తనిఖీ ప్రక్రియ ఉంటుంది కాబట్టి మధ్యాహ్నం1:30 లోగానే చేరుకోవాలన్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా అడ్మిట్ కార్డులో ఒక పాస్పోర్ట్ సైజ్ ఫోటో, మరొక పోస్ట్ కార్డు సైజు ఫోటోను అడ్మిట్ కార్డుకు అతికించాలని అన్నారు. అదనంగా మరొక పాస్పోర్ట్ సైజ్ ఫోటోను వెంట తెచ్చుకోవాలన్నారు. అప్డేటెడ్ ఆధార్ కార్డును తీసుకురావాలన్నారు. లేటెస్ట్ ఫోటోతో కూడిన ఐడి ప్రూఫ్ ను అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి తీసుకురావాలన్నారు. దివ్యాంగులు ధ్రువీకరించిన సర్టిఫికెట్లను తీసుకురావాలన్నారు. పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు పెన్నులు పెన్సిళ్లు ఎట్టి పరిస్థితుల్లోనూ తీసుకురావద్దని సూచించారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులకు పెన్నులను అందజేయడం జరుగుతుందన్నారు. పరీక్ష కేంద్రాలకు ఎలక్ట్రానిక్ పరికరాలైన మొబైల్ ఫోన్లు, డిజిటల్ చేతి గడియారాలు, బ్లూటూత్ వంటివి అనుమతించబడవని పేర్కొన్నారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నీట్ పరీక్షను సజావుగా నిర్వహించేందుకు సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో ఏర్పాట్లను పూర్తిచేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. అభ్యర్థులు సందేహాల నివృత్తి కోసం 0878-2997247 టోల్ ఫ్రీ నెంబర్లు సంప్రదించాలని తెలిపారు.



## హనుమాన్ చాలీసా పారాయణ గోడ ప్రతుల ఆవిష్కరణ

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** కొత్తపల్లి మండలం చింతకుంట గ్రామంలో ఈనెల11వ తారీకున శ్రీసీతరామ భక్త హనుమాన్ సహిత దేవాలయంలో నూట ఎనిమిది సార్లు హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం కరీంనగర్ ఎమ్మెల్యే గంగులను వారి క్యాంపు కార్యాలయంలో చాలీసా పారాయణ బృంద సభ్యులు పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో హనుమాన్ దీక్ష స్వాములు నేడు ఎమ్మెల్యే గంగులను కలిశారు. చాలీసా పారాయణ కార్యక్రమానికి రావలసిందిగా వారిని ఆహ్వానించారు. అనంతరం హనుమాన్ మాలధారణ స్వామి పెరుమాండ్ల కమల్ గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన పారాయణానికి సంబంధించిన గోడప్రతులను ఎమ్మెల్యే గంగుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల వెంట నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్, కరీంనగర్ ఫ్యాక్స్ చైర్మన్ పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, మాజీ జిల్లా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేని మధు, మాజీ సర్పంచులు జింక సంపత్, నాయిని ప్రసాద్, శేఖర్ రావు, గురు స్వాములు రమణాచార్యులు, తిరుపతిగౌడ్, కమల్ గౌడ్, హనుమాన్ మాలధారుల బృందం పాల్గొన్నారు.

## మెరుగైన ర్యాంకు సాధించేలా కృషి చేయాలి

**కరీంనగర్ టౌన్, ఎలగందల్ టైమ్స్:** స్వచ్ఛ సర్వేక్షన్ 2024, 2025 లలో నగరపాలక సంస్థ కు మెరుగైన ర్యాంకు సాధించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కమీషనర్ చాహాత్ బాజ్ పాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కళాభారతి లో శుక్రవారం రోజు వార్డు ఆఫీసర్లు, జవానులు, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ లు, సానిటేషన్ ఇన్ స్పెక్టర్లతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రేషన్ కార్డుల లబ్ధిదారుల ఎంపిక, నగర పారిశుధ్యం , ఆస్తి పన్నులు, అసెస్మెంట్ల రివైజ్డ్, కొత్త ట్రేడ్ లైసెన్స్, రెన్యూవల్, ట్రేడ్ టాక్స్ కలెక్షన్ తదితర అంశాలపై అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. పలు సలహాలు సూచనలు చేస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డీఆర్ఎఫ్ టీం ఉద్యోగులకు పీపీఈ డ్రెస్ కోట్ కిట్ ను కమీషనర్ తన చేతులమీదుగా పంపిణీ చేసి... స్వచ్ఛ సర్వేక్షన్ లో భాగంగా బల్క్ వేస్టు జనరేట్ పై స్వచ్ఛ్ హెూటల్స్, స్వచ్ఛ్ రెస్టారెంట్స్, స్వచ్ఛ్ హాస్పిటల్స్, స్వచ్ఛ్ ఫంక్షన్ హాల్స్ కాంపిటీషన్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ప్రతి కమర్షియల్ షాపునకు ట్రైడ్ లైసెన్స్ తప్పనిసరిగా కట్టించాలని ఆదేశించారు. అంతేకాకుండా ట్రైడ్ లైసెన్స్ పన్నులను కూడ వసూలు చేయాలని ఆదేశించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నివారణ పై ప్రత్యేక దృష్టి పెట్టి, ఎన్ ఫోర్స్ మెంట్ ప్రారంభం చేయాలన్నారు. రేషన్ కార్డుల లబ్ధిదారుల ప్రక్రియను వేగవంతం పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమీషనర్లు స్వరూప రాణీ, ఖాధర్ మొహియుద్దీన్, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, ఆర్వో భూమానందం, సివిల్ సప్లై అధికారి తదితరులు పాల్గొన్నారు.

క్యాష్‌లెస్ / రీయింబర్స్‌మెంట్
సింగరేణి, TG Govt, NPDCL, BSNL, Excise
ఉద్యోగులు & డిపెండెంట్ సభ్యులకు అన్ని రకాల ఇన్సూరెన్స్
నగదు రహిత వైద్య సేవలు
SCCL BSNL TSTRANSCO TSGENCO
FORTUNE MEDCARE HOSPITAL Ray of HOPE
Helpline : 9985 104 108
అన్ని రకాల హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ హోల్డర్లకి OP ఉచితంగా చూడబడును